భారతి — కళా సాహిత్య విజ్ఞాన వేదిక

చందనయాత్ర

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

[శ్రీ సింహాచల క్షేత్రస్థిత శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామివారికి సౌమ్య వైశాఖ శుద్ధ తదియనాడు జరిగిన గంధపుటొలుపుటుత్సవమునందు చదివిన పద్యములు]

పొంగిన చందనానిల విపుల్ల పరీమళ సాధువాసనా
భంగము లీ వనాంతరపు బాటలఁ బూఁ బొదరిండ్లు రాచికొం
చుం గెలసంబుగాఁగఁ జనుచుం గలచుం జిఱుగుండెలో నెడో
సింగిపు జూలునుండి విరచించిన చందనయాత్ర పాగెనో !

ఇంతి ! సృష్టి మొదల్ వినంబడదుకానీ ! నిక్కమే నీ పసి
ప్రాంతంబందున నున్న దొక్కఁడు వరాహం బిద్దియున్ నూతన
ప్రాంతంబందున చెల్లెలా ! బురద మెచ్చంబోద గందంబు మై
వంతన్ జందన మమ్మ మెత్తుకొని నిద్రాసక్తమై చొక్కెడున్.

ఒక చిత్రం బది నీకు చూపెదను రావో చెల్లెలా ! సింహా
ముకమౌ పర్వత మొక్క డున్నది ధనీమంజూషికా భూత మ
ల్లకొనన్ గందపుపేళ్ళ లూడ్చికొని మల్లాడుం జమీ ! పోత్రి తా
వొక యేడాదికి నొక్కనా డదియు నేడోసీ ! ధృతాభాగసీ !

అచటికిఁ గొంచుఁబోయిన యసంతర మందు నిసీ ! మృషావచో
నివయు ! యిదేమి పోత్రియని నీవు మృగేంద్ర మటంచు నాడెదో
విచికిలగంధి ! పోత్రి పదివేసము లెప్పుడు వేయుమండు తా
మ్మి చెడని గుండెతో కనవలెం, గనిపించు వరాహమూర్తియై.

మనకేమి యెవఁడో యున్మత్తుఁడో దనుజుఁడుకడువులోనుండి నాకమువిమాట
మిన్నట్టి కొడుకుతో వివదించి పాట్ట చీల్చిందుకొన్నట్టి యల్పిష్ఠ గాధ
ధరణి చాపగఱుట్టి శరదిచెంబుగఁ బట్టుక జహిష్ఠ యగుచు బంగారుకమల
వొలయించు వానిని నువిద యమ్కించు వెంటాడినట్టి వరాహమైన పురుషు

తొలుత నా చాపచుట్టలో దూరినట్టి
పురుషు లోకమ్ము మెచ్చుచో పురుషుఁ డన్న
వతవిఁ గనుగొందమే ఓసి యజ్ఞనేత్ర
అతవిఁ గనుగొందమే ఓసి యజ్ఞనేత్రి !

ముగుదా ! నే నిటులంటి నంచు నరసింహుం జూడకే నీవు గో
డిగ నా గోడిగ నిప్పులెప్పుడుఁ జిరంటీ ! యుంటియే యుండు ముం
దుగ నా కోఱల యందునన్ నళములందున్ నీకు నా కేంచే
యుగ మాతం డితఁ డితఁ డాతఁడనగ నందుర్గదే చెల్లెలా !

గిరు లొరపికొంచుఁ జేళ్ళురేగిన వరాహ
దంష్ట్రలే నరసింహు నుద్దండ నళము
లంత పని పట్టి గోళ్ళతో వాచరించె
కుమర నెత్తురు పెదవితో నంటలేదు.

ఎమ్మో గోటెరుపేసి చన్న గుడుపై యేగోళ్ళు వాగేళ్ళుగా
దువ్వన్ రక్కసఁజేసి తొమ్ము పొలమందున్ మేర్పులో చెర్పు నీ
టి స్నిగ్ధ్రి జిలగ గన్నజిలిమ వండించెన్ మహాళ్ళాతి, నీ
కమ్మన్ చిట్టచివ్ల గోళ్ళు తెలువుంగాఁ బాడవే ! వెచ్చెలీ !

ఏ దేవన్ దశకంధరుండు మునుపే యేడాడియో యొక్క యే
డాదిన్ గొంచును పోయి యుంచె తన యింటన్ క్లిష్టదుర్జాతియై
కాదా యీ కిటియున్ నృసింహమయి ప్రక్కల్ స్వామి కావుండు శ్ర
ద్ధా దీనుండయి యిప్పు డమ్మనుము దైత్యస్వామి యేవమౌనొకో !

నిగుడం దమ్మను గాళ్ల దుప్పటిని వే నిద్రించుచో దుప్పటిన్
బిగియన్‌లాగ మెలంకునై చనును వెన్నెంటన్ మఱిన్ చందన
స్థగితంబౌ ద్విపటిన్ బిగించుకొని దీక్షన్ స్వామి యిర్మార్తి మ
ధ్యగ లక్ష్మిన్ పరిరక్ష సేయు మఱి రాడాయిన్ దశాస్యుం డిటన్.

ఈ నీటి బుగ్గ గిరి కా
లూనిన లక్ష్మీసమేతు డుగ్ర వరాహ
శ్రీ నరసింహుడు మాకున్
బ్రాణంబుం యందు సతము భద్రత గూర్చున్

స్వామి మేన నొలువబడిన గందపుఁ బేళ్ళు
నాదు జన్మ వాసనాచయంబు
పెరిమ నొలుచుగాక బెరడులు బెరడులు
గాఁగ బేళ్ళు పేళ్లుగాగ నివుడు.



"పొన్నూరు శ్రీ భావనారాయణస్వామి దేవాలయ దక్షిణ గోపురము"
ఫోటో : పి. వి. ఆర్. అప్పారావు, లైబ్రేరియన్ పొన్నూరు గుంటూరు జిల్లా

శతపత్రసుందరి

ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి

పెద్ద పొడుగైన బల్ల. దానిమీద పాల్కడలి నురుపువంటి వస్త్రం గాలికి కొంచెం ఒయ్యారంగా కదులుతున్నది. ఎదా పెదా—బ్రహ్మీ మూర్తులు చుళుకీకృత శాస్త్రసాగరులు, కళా శాలపండితులు బారులుతీరి కూర్చున్నారు. ఆగరుధూపాల సువాసనలు బద్ధకంగా వ్యాపిస్తున్నాయి.

ఆగంతుకుణ్ణి — తెల్లబోయి చూస్తున్నాను. గురువూజ — అన్నారు.

అవో 'గురు స్సాక్షాత్ పరం బ్రహ్మ! తస్మై శ్రీ గురువేనమః'—అనే భారతీయ సంస్కృతి పరిమళం 'ఆచార్యదేవో భవ' అనే ఆర్యభావ గంధం ఆ ప్రాంతమంతా వ్యాపించినట్లుంది!

కళాశాలాధ్యక్షులు డా. కీలాంబి రామానుజాచార్యులవారు, మహామహోపాధ్యాయ తాతా సుబ్బరాయశాస్త్రులవారు [బ. శ్రీ. పేరి లక్ష్మీనారాయణ శాస్త్రులవారు, పర్చూరి చిన సీతారామస్వామిశాస్త్రులవారు,ఆకొండి వేంకట శాస్త్రులవారు అక్కడ వేంచేసి ఉన్నవారిలో ప్రముఖులు.

విద్యార్థులు వినయపూర్వకంగా ఒక్కొక అధ్యాపకులవే నమోదించి గంధ పుష్ప ఫలాదులను సమర్పించడం, నమస్కరించడం—వారు ప్రత్యుత్తరంగా అమృత మందహాసంతో స్వీకరించడం — కన్నులకు ఎంత పవిత్ర మధుర దృశ్య మయ్యా అది:

ఆ కల — ఆ కల మళ్లా ఎన్నటికైనా తిరిగి వస్తుందా మనకళ్ల ఎదటికి?

విద్యార్థులు గురువులపై తమ భక్తి ప్రాదుర్భావం వంచి వ్రాసిన పద్యాలు చదివారు.

అప్పటి కింకా నే పక్కడి విద్యార్థిని కాను. అయినా — వారి మధ్యకు దూకి నేనూ చదివాను కొన్ని పద్యాలు — ఆశ్చర్యపడి చూశారు అందా ఈ కొత్తవాణ్ణి.

తర్వాత సంవత్సరం చేరాను—ఆ కళాశాల విద్యార్థిగా. నాటి దృశ్యం మాత్రం గొప్ప చిత్రకారుడి వర్ణచిత్రంలా నా మనస్సులో సుముద్రిత మయిపోయి వుంది.

ఈనాడు ఆంధ్రదేశంలో అనేక సంస్కృత కళాశాలలు వుండవచ్చు. అవి సమీచీనంగా నడుస్తూనూ వుండవచ్చు. కాని విజయనగర సంస్కృత కళాశాల చరిత్రమాత్రం విశిష్టమైనది.

• • •

ఆధీత భోజులు అపర కృష్ణదేవులు అయిన విజయనగర మహారాజులు వేద శాస్త్ర సమాదరణంలో ఎన్నిక గన్నవారు. పర్ విజయరామ గజపతి మహారాజులుంగారి సత్సంకల్ప బలంవల్ల మొట్టమొదట విజయనగరంలో ఈ సంస్కృత శారదాలోకం వేదపాఠశాలగా ప్రారంభ మయింది. తరువాత మద్రాసు వారి ప్రోత్సాహంతో 1900 సంవత్సరంలో శ్రీమాన్ కీలాంబి రామానుజాచార్యులవారి క్రియా నైపుణ్యంవల్లనూ, శ్రీ రాయుడు శాస్త్రులవారిసహాయసంపత్తితోనూ సంస్కృత విద్యాశాల ఉద్భవించింది. అది కాశీ సంస్కృత విద్యాపీఠానికి అనుబంధింపబడింది. కనుక విద్యార్థులు కాశీ వెళ్లి పరీక్షలు ఇస్తూండే వారట! తదుపరి మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధసంస్థ అయి, ఈ కళాశాల శిరోమణి, విద్వాన్ పరీక్షలకు విద్యార్థులకు శిక్షణ ఇస్తూ ఏకైక దక్షిణభారత సంస్కృత కళాశాలగా విలసిల్లింది.

తర్వాత ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పడ్డ నాటినుంచీ దానికి అనుబంధ కళాశాల అయి విద్యాప్రవీణ, ఉభయ భాషాప్రవీణాది ప్రాచ్య విద్యద్విరుదు పరీక్షలకు శిక్షణ ఇస్తూ వందల కొద్దీ విద్యార్థుల ఆర్షవిద్యాభివృద్ధికి అలవాలమై ఒప్పుతూ ఉన్న సంగతి అందరూ ఎరిగి ఉన్నదే. అంతేకాక దీనికి అనుబంధంగా బుక్, యజు, స్సామ వేదాధ్యయనం కూడ అవ్యాహతంగా జరుగుతూ ఉండడం ఒక విశిష్టాంశం.

1954—55 విద్యాసత్సరంలో ఒక ఓరియంటల్ హైస్కూలుకూడ దీనికి చేర్చబడి గణనీయంగా నడుస్తూ ఉన్నది.

• • •

మొట్టమొదటనుంచీ ఈ విద్యాశాల అదృష్ట మేమంటంటే ఒక్కొక శాస్త్రాన్ని పరిపాలించ గలిగిన దిగ్దంతులు దీనిలో అధ్యాపకులై ఈ విద్యాసంస్థ కీర్తి ప్రతిష్ఠలను ఘనమనిపించేశారు.

వ్యాకరణాలంకారశాస్త్రాలు [శ్రీ సుబ్బరాయశాస్త్రులవారున్నూ, అర్థానికి శ్రీ లక్ష్మీ

మిగతా 7 వ పేజీలో

విజయనగర సామ్రాజ్యంలో వర్ధిల్లిన నృత్య సంప్రదాయాలు

రచన : నటరాజ రామకృష్ణ

తెలంగాణములో వెలసిన మహా సామ్రాజ్యము కాకతీయులది. వారి తరువాత హైందవ సంస్కృతి వికాసానికి, మతోద్ధరణకు విద్యారణులవారు తుంగభద్రానది ఒడ్డున విజయనగర మహా సామ్రాజ్యము స్థాపించారు. ఆ సామ్రాజ్యములో వుండిన నృత్య సంప్రదాయమును గురించి మనకు యెక్కువగా తెలియక పోయినా ఆ నాటి నృత్య కళా వైభవాన్ని తెల్పే నర్తనశాల వర్ణన పాశ్చాత్య చరిత్రకారుల రచనల నుండి తెలిసికోగలము. ఆ కాలము శిల్ప సంపదలో ఎన్నో భంగిమలు వెల్లివిరిసినవి — ఆనాటి నృత్య సంగీత సంప్రదాయాలకు గ్రంథములు యొచ్చటనైనా దొరకగలవేమో? 'అవెగొంటె' వారివద్ద నేమైనయున్నవేమో? విజయనగర రాజుల తరువాత వచ్చిన తంజావూరు నాయక రాజుల కాలంలోని నృత్య రీతుల గూర్చి కొంతవరకు మనకు తెలియుచున్నది. కాని విజయనగరములో నుండిన విశిష్ట సంప్రదాయము యొట్టిదో పూర్తిగా తెలియరాదు. ఆ కాలంలో పేరిణీ ప్రేంఖణ యుత్పాది రీతులున్నవి కొన్ని కావ్యములందు గానవచ్చును. 'పేరిణీ'ఆటక్రమము—పుర్గర విన్యాసము నాట్య శాస్త్ర గ్రంథములలో మనకు కన్పించును. కాని అరాజుల దర్బారులో అందు ప్రదర్శింపబడిన జతులు, గీతములు మాత్రములేవు. దర్బారు కౌశిక, భాగవత రీతిఆ కాలంలో వుండినది. కాకతీయులు శైవ మతస్థులగుటచే జంగము దేవరలు శివలీలలను భాగవతములుగా ఆడి, శివ పురాణము ప్రజల్లో ప్రచారము జేసినట్లు, రాయల వంశీయులు వైష్ణవులగుటచే దాసరి భాగవతులు, కృష్ణ కథలను విశేషంగ ప్రచారము గావించివారు. అనాది నుండి యీ రెండు తెగలవారు భాగవతుల వాడుట మన దేశంలో గలదు. ఎర్రగొల్లలు అనవలసిన తెగవారు గూడా భాగవత కథలకు వీధి నాటకములుగా ఆడుట మన దేశములో వున్నది. విజయనగర రాజుల కాలం నాటికే కూచిపూడి భాగవతులు భాగవతము వాడుచున్నట్లు, మహాదేవల్లి కైఫీయత్ వల్ల తెలియుచున్నది. ఆకాలంలో యక్షగాన విద్య గూడా ప్రముఖుల ఆదరణ బడిసినది. బళ్లారి, కోళారు మొదలైన ప్రాంతాల్లో నేటికీ తనుగు బాణీ భరత విద్య వుంది—పదములు, జావళీలకు అభినయము, పద వర్ణములకు నృత్యము అడుట గలదు— ఆ ప్రాంతాల్లో మనకు కొన్ని నాట్య పద్ధతులు దొరికే అవకాశముంది.

కర్నూలు జిల్లాలో భరత నాట్యము, భాగవత సంప్రదాయం రెండూ — ప్రచారంలో వున్నవి. నేటికీ కొన్నివూరుమూల గ్రామాల్లో దేవుని తిరునాళ్లలో నృత్య కేళిక జరుగుచున్నది. బనగానపల్లి నవాబు గారి ఆదరణలో భాగవత కళ ఈ ప్రాంతంలో ప్రచారము జరుగుటకు అవకాశ మేర్పడినది — ఈ ప్రాంతీయ భాగవత యక్షగాన నాటకములుగేగాక, కూచిపూడి భాగవతము — భామా కలాపము గూడా ప్రచారములోనికి వచ్చినవి. బనగానపల్లి నవాబులు రెండు శతాబ్దాలక్రిందట కొందరు కూచిపూడి కళాకారులను ఈ ప్రాంతానికి ఆహ్వానించినట్లూ, వారికి 'కోటకొండ పట్రాలు' యీనాముగా యిచ్చినట్లు, ఆ భాగవతులు అచ్చట స్థిరపడి కలాప విద్యను ప్రచారము చేసినట్లు చరిత్రలు తెల్పుచున్నవి. శ్రీశైల క్షేత్రములో శివరాత్రి సమయాన భక్తుల ఏర్పాట్లలో భాగవతులు ఆ ప్రాంతానికి వచ్చి కేళిక చేసిదారు. పూర్వము సంవత్సరములో కొద్దిమాసములు మాత్రము భక్తులు శ్రీశైల క్షేత్రమునకు దర్శింపడివారు గనుక వీరు దశవిధ శివ లీలలు యుత్పాది శివపురాణ గాథలను ప్రదర్శించెడివారు. అహోబిలం మరొక ప్రసిద్ధ వైష్ణవ క్షేత్రము. అహోబిల నరసింహస్వామికి అంకితముగా యక్షగానములు, వీధి నాటకములు వెలసినవి. అవి భాగవతులు ఆడుట కలదు. ఆ భాగవతులు చాలా ప్రసిద్ధులైనవారు. ఆనంప్రదాయము మనకు అచ్చటి ప్రక్కల గ్రామాల్లో లభించగలదు. అది భాగవత బాణీ — మార్కాపురంలో ప్రాచుర్యము మున్నది. అందు నృత్యపూజ వుండినది. నేటికి కొందరు వృద్ధులైన కళాకారులు అచ్చట వున్నారు. వారు అలయ రీతి, భరత నాట్యం రెండూ తెలిసినట్టివారు. ఇచ్చటి విష్ణు ఆలయంలో నున్నరాయలు పలికే స్తంభములున్నవి. ఈ ఆలయము ముందరి భాగం విజయనగరరాజులవాటి శిల్ప కళా వైభవములో వరాజిల్లుతుంది. లోపలి ఆలయం శిల్పము కాకతీయుల కాలంనాటి శిల్ప సంప్రదాయంలో వున్నది—మహానంది గూడా ప్రసిద్ధ క్షేత్రము అయిననూ, అచ్చట స్థిరముగా నర్తక బృందములు నివాస మేర్పరచుకొని ఉండినట్లుగా గాన్పించదు. దేవుని తిరునాళ్లకు, పుణ్య తిథులకు సంచార బృందములు ఈ ప్రాంతానికి వచ్చి కేళిక చేసినట్లు కన్పించు చున్నది. ఈ ప్రాంతంలో స్త్రీ నర్తకినులచే ఆలయాల్లో ఆగమ శాస్త్రము పారముగా నృత్యపూజ, భరత నాట్యమూ పురుష నాట్య బృందములచే యక్షగాన, భామా వతములు ఆడబడుచున్నవి. బనగాన పల్లి నవాబులు, కర్నూలుకి నవాబుల దర్బారులో తురక సంప్రదాయపాట అట వుండినదా ప్రస్తుత కాలంలో అంతగా కన్పించుట లేదు.

హిందూపురం, మొగుండ ప్రాంతాల్లో వీధి నాటకము, యక్షగానము ప్రచారములో వున్నవి. బొమ్మలాట ఒక ప్రసిద్ధ కళగా ఈ ప్రాంతము వారు ఆడేవారు . కాని ఈ కాలములో ఆ కళ మరుగునపడి పోయినది. ఆ బొమ్మలాటములోని ఒక అందమైన స్త్రీ బొమ్మ న్యూయార్కు పట్టణములోని భారతీయ చేతి పరిశ్రమల కేంద్రాన్ని అలంకరించింది. భాగవత, భారత విద్యలు అంత విశేషంగా ప్రస్తుత కాలంలో అనంతపురం జిల్లాలో మనకు కనిపించకపోయినవనూ, ప్రపంచ ప్రఖ్యాత కళాకారులకు కనుల పైకుట్టమైన లేపాక్షి దేవాలయము ఈ ప్రాంతంలో వెలసింది — ఆ దేవాలయంలో నృత్య శాస్త్రానకు సంబంధించిన యెన్నో సుందరమైన భంగిమలున్నవి. జానపద శైలిలో చిత్ర లేఖన రీతులున్నవి. ఆ శిల్ప భంగిమలు నృత్య కళాకారులకు యెంతగానో ఉపయోగపడునట్టివి. యెన్నోస్థానకములు,కరణవిన్యాసాలుశాస్త్రాల్లో రచన చేయబడినట్టివి ప్రచారంలో లేక మరుగు పడినట్టివి ఈ ఆలయంలో మనకు కన్పించగలవు. తాడిపర్తి, కదిరిలో గూడా సుందరమైన ఆలయాలున్నాయి. అందు అత్యంత రమణీయమైన శిల్ప సంపదవుంది. లేపాక్షి, తాడిపర్తి, హంపీలోని ఆలయాల్లోని శిల్పమును మనము జాగ్రత్తగా పరిశోధించిన మనకు శాస్త్రీయ భంగిమల యొక్కస్వరూప, స్వభావములను అధ్యయించుటకు, తెలిసికొనుటకు యెక్కువగా అవి ఉపయోగించగలవు. వివిధ రసములను ఒప్పించుటకు ఆ కాలములోని శిల్పులు ఏ ఏ విధముగా స్త్రీ పురుష విగ్రహములను ఏ ఏ కోణముల్లో చెక్కియున్నారు, ముఖములో కళ భావములను ఏ తీరున ఒప్పించి యున్నారు—ఇవన్నియూ తెలిసికొనుటకు ఆ శిల్పము యెంతగానో ఉపకరించును. నాట్య శాస్త్రము శిల్పములో ఏవిధంగా రూపాందించబడిందో అంత మాత్రము తెలియునుగాని, సంప్రదాయ విద్యా పరిశోధనకు మాత్రము ఎక్కువగా ఉపకరించదు. మరియు మాతాన ప్రయోగములు చేయు ఉత్సాహవంతులైన యువకళాకారులకు గూడా ఈ ఆలయ శిల్పము యెక్కువ సహాయకారిగా ఉండును. ఏదైన ఒక పౌరాణిక గాథలోని ఒక ఘట్టమును రంగస్థలముపై ప్రదర్శించవలెనన్న వివిధ పాత్రలు స్టేజిపై వివిధ భంగిమల్లో, వివిధ భావములు ప్రకటిస్తూ నిలిచే తీరులు అలంకరణ విధానములు అన్నియూ ఈ ఆలయాల శిల్పము యొక్క సహాయంతో సులభంగా రూపాందించ వచ్చును.

కడప జిల్లా పేరెత్తగానే మనకు తాళ్లపాకకవులు జ్ఞాపకం వస్తారు. తిరుమల వేంకటేశ్వరునిపై వేల కొంది సంకీర్తన గీతములు, పదములు మొదలైన వెన్నో యీ భక్త వరేణ్యులు రచన చేసినారు. అన్నమాచార్యుని పేరు వినని ఆంధ్ర కళాకారుడరుదుగావుండును. ఈ కీర్తన లన్నియూ ముఖ్యంగా సంకీర్తన సంగీత సంప్రదాయానికి ఉపయోగపడినవి.

దక్షిణాది సంగీతాన్ని మనంవాల్పు విధాలుగా చెప్పవచ్చును. సంకీర్తన సంగీతము, పాటకచ్చేరి సంగీతము, నాట్య కచ్చేరి సంగీతము, కలాప సంగీతము. ఈ నాలుగు బాణీలనూ వల్లూరు మహా పురుషులు సృష్టించారు. నలుగురూ భక్తులే — నల్గురూ తెనుగువారే — సంకీర్తన సంగీతమును తాళపాకవారు సృష్టించారు. అన్నమయ్య ఆయన వంశీయులు చిన్నయ్య, తిరుమలయ్య యిత్యాదులు. పాట కచ్చేరీ సంగీతమునకు జీవము త్యాగరాజు. ఆయన కీర్తనలు లేనిది నేటి కాలములో కర్నాటక సంగీతమేలేదు. కర్నాటక సంగీత కచ్చేరీయే లేదు. ఆయన ప్రతిరాగాన్నీ యంత సంపూర్ణంగా ఉపయోగించి కీర్తనలు రూపాందించివారనగా, తరువాత తరములో వారు యెవరూ ఏ నూతన కీర్తన వ్రాసిననూ అది త్యాగరాజుల వారి యొక్క ఏదో ఒక కీర్తనకు పోలి యుంటుంది. ఆయన రాగాలలో యే యొక్క కళను గూడా వదిలి పెట్టలేదు. రాగముల గూర్చి అంతటి సంపూర్ణ జ్ఞానము ఆయన కల్గియున్నాడు. నాట్య సంగీతము, నాట్య సంగీతమనగా ముఖ్యంగా ఆట కచ్చేరీ సంగీతము. ఆట కచ్చేరీకి తలమానికం ఆభినయం — అదే భారతదేశంలో ప్రపంచానికిచ్చిన ఉత్తమ కళా సందేశం. ప్రపంచంలో మరే ప్రాంతంలోనూ లేని రసాభినయం భారతీయనాట్యవేత్తలువృద్ధి పరిచారు. అందులోనూ ఉత్తమవైన రీతిని ఆంధ్రులు వృద్ధిలోనికి తెచ్చారు. దానికి కారణం క్షేత్రయ్య పద కవిత, క్షేత్రయ్యకుముందుగా యింతటి మహత్తర అభినయ రీతి భారత దేశంలో లేదనే చెప్పాలి. ఆతని పద కవిత ద్వారా నాట్యాభినయం వృద్ధిలోనికి వచ్చింది తద్వారా సాత్వికాభినయం ఒక ప్రత్యేక కళగా రూపాందినది. కలాప సంగీతమును మన దేశానికి ఇచ్చినవారు యోగి సిద్ధేంద్రులవారు— కళాప మనగా వేద వాక్యాని అర్థము. ఈ కలాపము, యక్షగానములందు 'దేశి' సంప్రదాయ సంగీత బాణీ విశేషంగా వుంటుంది. ఈ బాణీలో రచన చేసి దేశానికి అందించినవాడు సిద్ధేంద్రుడు — తద్వారా దేశీయ బాణీలు ప్రచారంలోనికి వచ్చినవి. ఇంతకు మించి దక్షిణాదిన విశేషించి సంగీత బాణీలు లేవు. తమిళ దేశంలో దేవతా ముల, తిరువుగళు మొదలైన భక్తి సంగీత రచనలు పాడే సంప్రదాయముంది. అది భజన రీతియే. గాని తమిళనాడులో మాత్రం ఆ సంగీతం పరిమితము. దక్షిణాపథమంతటా ఆ రీతి ప్రచారంలో లేదు. క్షేత్రయ్యమువు— నన్నయ్య, తిక్కన, ఎఱ్ఱాప్రగడ మొదలినవారే సంగీత త్రిమూర్తులని త్యాగరాజ, దీక్షితులు, శ్యామశాస్త్రిని సంగీతజ్ఞులు పేర్కొంటారు. ఆ విధంగానే పద త్రయమని క్షేత్రయ్య, పారుగపాణి, సభాపతయ్య ఈ ముగ్గురిని పేర్కొనవచ్చును. ఈ ముగ్గురు పద కవిత్వమును అనేక రీతుల అభివృద్ధి పరిచినారు. క్షేత్రయ్య మువ్వపురి నివాసి—తంజావూరు వేలిన నాయక రాజుల కాలంలో వుండినాడు. పారంగపాణి కార్వేటి నగర సంస్థానములో వుండినాడు— సభాపతయ్య తంజావూరులో వుండినాడు. క్షేత్రయ్య మువ్వలోని గోపాలుని అంకితముగా పదాలు రచన చేసినాడు. వాటినే మువ్వ గోపాలపదాలు, మువ్వగోపాలపదాలు అనిగూడా పిలుతురు. పారంగపాణి కార్వేటి నగరంలో వెలసిన వేణు గోపాలునికి అంకితముగా పద ములు రచన చేసినాడు. అవే వేణుగోపాల పద ములు లేక పారంగపాణి పదములు అని పిలువబడుచున్నవి. సభాపతయ్య మన్నారుగుడి దేవళములోని రాజగోపాలునికి అంకితముగా పద ముల రచన చేసినాడు. వాటినే సభాపతయ్య పదాలు లేక రాజగోపాలపదాలు అని పిలువుతురు. వేణుగోపాలుడు కార్వేటి నగర ప్రభువులు ఆరాధ్య దైవమైనట్లు — రాజగోపాలస్వామి తంజావూరువాయుకరాజుల ఇలవేల్పు అయివుండెడివి. ఈ ముగ్గురిలో క్షేత్రయ్య పదములూ, సభాపతయ్య పదాలు యొక్కువగా పాడుటకు అనువుగా వుండగా నట్టి సంగీత రచనలు — ఈ రచనలు లింగికాభినయ ప్రాధాన్యముగా ప్రదర్శించ దేవి. కార్వేటినగర సంస్థానాధి పతులు, నృత్య కళకు యెన్నో తెరంగుల వృద్ధి పరిచారు పెద్ద వర్ణములు,లేక చౌకవర్ణములు రచన చేసిన

(మిగతా 7 వ పేజీలో)

ఆలన పాలన లేని అటవీసంపద

శ్రీ ఎం. ఎస్. డాకే

పురుషేశ్వరుని ఉచ్ఛ్వాస నిశ్వాసములే వేదములుగా అభివ్యక్తములైనవని హిందువుల విశ్వాసం. 'యస్యనిశ్వసితం వేదాః' అని శ్రుతి.

నీవు ఆస్తికుడవైనా, నాస్తికుడవైనా ఒక విషయంమాత్రం ఒప్పుకొనక తప్పదు. ఆడవులకు వానలకు దగ్గర సంబంధం వున్నదని వైదిక మంత్రదృష్టులు ఏనాడో గుర్తించారు వారి లౌకిక వస్తు తత్త్వదర్శనపాటవం ఎంత అగాధమైనదో, అంత అతిమానుషమూ అద్భుతమూ ఆడవుల వాతావరణ జలవిద్యుత్కమతరంగ వాహినులను ఆకర్షిస్తవనీ, అది కారణంగా నేలపై వానపడుతుందని వారు కనిపెట్టారు. వానినే నేటి లౌగోళిక తత్త్వవేత్తలు'వాణిజ్య వనవములు'అనిపిలుస్తున్నారు. అట్లు కాని యెడల 'ఆడవుల వల్ల వానలు పడతవి అని వేదములు ఉద్ఘోషించజాలవు.

అయితే మనం నేటి కొత్తరకం చదువుల వల్ల,అలవాట్లవల్ల పెక్కుమంచిఆచారాలను, సంప్రదాయాలకు విస్మరించడానికీ, ఉపేక్షించడానికీ అలవాటు పడ్డాము. పోనీ పాతవి పోతే పోయినవి, అంతకంటె మంచిని కొత్తవేమైనా వానికి బదులుగా అలవాటు చేసుకోలిగినామా అంటే అది అంతకంటె పూజ్యం. అనాదిగా పామాజిక శ్రేయస్సాధకతా సమర్థములైన చక్కని ఆచార సంప్రదాయములను, నీతి నియమాలాన్ని గాలికి వదిలి శూన్యంలో తిరగడం పాంఘికనీతిదృష్ట్యా క్షమించరాని అపరాధం. దీనివెనకా పట్టించుకున్నట్లు తోచదు. ఇతే ఇందరకు అచ్చంగా ప్రభుత్వాన్నే అప్పుపెట్టడంలో న్యాయంలేదు. ప్రజాస్వామ్యమంటే పౌరులు గుణదోషసమాహార ప్రతిబింబమేకదా?

క్షమించరాని ఉపేక్ష

విధిగా శ్రద్ధవహించి తీరవలసిన ప్రధాన విషయాలనెడ మనం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించడానికి అలవాటు పడ్డామనడానికి జాతీయ అటవీ సంపద యెడల మనం ప్రదర్శిస్తున్న క్షంతవ్యంకాని ఔదాసీన్యమే ప్రత్యక్ష దృష్టాంతం. ఇది ఆత్మహత్యే, అతిశయోక్తి అని కొట్టిపారేసేవారికి అంచనా సంఘంవారి యిటీవలి నివేదిక కమనివ్వు చేయగలదు.

అటవీ సంపదను నిలబెట్టడానికి కొత్త ఆడవులను పెంచడానికి మనం బొత్తిగా ఏమీ చేయలేదని ఆక్షేపించడం నా ఆశయంకాదు. అయితే మనం చేసింది చాలా తక్కువ అని మాత్రమే నా అభిప్రాయం. ఎడాలో నీటిబొట్టు. ఈసందర్భంగా మనం ఈపెట్టిన ఆకొద్దిపాటి కార్యక్రమాలు అమలుచేయబడుతున్న తీరు సత్ఫలకకంటె అన్యాయం. స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే ఎంతో ఆర్భాటంగా వనమహోత్సవ ఉద్యమాన్ని ప్రారంభించాం. కాని పోను పోను యీ వనమహోత్సవాలే 'వనం' అంతరించి, 'మహోత్సవం' మాత్రమే మిగలడం, అందుకై కోట్లాదిగా ద్రవ్యం వెచ్చించబడడం మాత్రమే జరిగింది. వనిక్కువ. ఎటాబోవం జాస్తి. ఈ సందర్భంగా అంచనాసంఘం సమర్పించిన నివేదిక వెల్లడించిన అంశాలను పరిశీలిద్దాము.

వానలకు ఆడవులకు చాలా దగ్గర మట్టి రికమున్నదని మనం మొదట్లోనే అనుకున్నాం. ప్రపంచ చిత్రపటాన్ని ఒకసారి పరకాయించి చూస్తే, ఎక్కడ ఆడవులు బాగా దట్టంగా, చిక్కగా ఉన్నవో అక్కడే వానలు విస్తారంగా పడేవని గుర్తిస్తాము. చాలా ఎత్తైన పర్వత శ్రేణులు మబ్బులను రాబట్టి , వానలను కురిపించే మాట నిజమేకాని,పర్వత శ్రేణులు సైతం ఆపారమైన వృక్ష సంపదకలవైనప్పుడే మబ్బులను ఆకట్టి, రాబట్టి కలుగుతవి.

మరి రెండు ప్రయోజనాలు

మబ్బులను రాబట్టి వానలను కురిపించడమేకాక, అనుషంగికములైన మరి రెండు లాభముల్నుకూడ సమకూరుతవి.

ఆడవులలోని వృక్ష సంపద పెద్దదలగా అల్లికగొన్న తన వేళ్ళద్వారా తాను తీసుకున్న నీటిని, తేమను భూమిక్రింది పొరకంతకూ సమంగా పద్దడం మొదలవుతవి. ఆకుళ్ళ పలతోనే బంగారంవంటి ఒండ్రుమట్టి వృధాగా కొట్టుకొనిపోకుండా, నిలిపియుంచడం రెండవది.

మనం ఒక ప్రక్కన వానలు పడకపోవడం వల్ల వ్యవసాయం కోత్పత్తులు దెబ్బతిన్నవని ఘోషిస్తూనే వున్నాము. కాని కొత్త ఆడవులను విస్తారంగా పెంచి, తద్వారా వానలను రాబట్టి దేశాన్ని సస్యశ్యామలం చేసి, వ్యవసాయోత్పత్తులను పెంచడానికి మనం చేసింది చాతక్కువ.

1951 నుండి యిప్పటికి ఒక కోటి పది లక్షల హెక్టార్ల వైశాల్యంగల ఆడవులను నరికి వేశాము. కాని అంతవైశాల్యంగల భూమిలో క్రొత్త ఆడవులను వేయలేదు. పాత చెట్లను వరుకుతూనే కొత్త చెట్లను పెంచాలి అని ప్రథమ పంచవర్ష ప్రణాళిక యిచ్చిన ఆదేశానికి, కైకొన్న శపథానికి యిది పూర్తిగా విరుద్ధము. నిర్దయగా నరికి పారవేసిన ఆడవులకు ప్రత్యామ్నాయంగా క్రొత్త ఆడవులను పెంచడం అనే పూచా ప్రభుత్వం, ప్రణాళికా సంఘం, ప్రజలు యీమధ్యవరిలో ఏఒక్కరికీ వచ్చినట్లు తోచదు. అనలు ఈ పద్ధతిలో ఆలోచిస్తున్నదోసే కనుపించదు. తత్ఫలితంగా మొత్తం భూమిలో మూడవవంతులో అడవులను పెంచాలను మన లక్ష్యం, ఆదర్శం, అందని పండుగానే, పగటి కలగానే మిగిలిపోయాయి.

చెట్టు గుంజ

1975 నాటికి 2 కోట్ల 20 లక్షల ఘనమీటర్ల చెట్టుగుంజ సరిక్రామికావన రాలకు కావలసి ఉంటుందనీ, ఈమొత్తంలో ఒక కోటి 20 లక్షల ఘనమీటర్ల చెట్టుగుంజ మనదేశంలోనే ఉత్పత్తి కాగలదనీ అంచనాలసంఘం మదింపు వేసింది. శాతగణితం ప్రకారం 1985 నాటికి పరిస్థితి కొద్దిగా మెరుగుకావచ్చు కాని, మొత్తంలకుకు పరిమాణాలదృష్ట్యా పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారుకావడం తథ్యం. ఆసాలున పరిశ్రమలకు ఉపయోగించు 'చెట్టుగుంజ' గిరాకీ 5 కోట్ల ఘనమీటర్లకు పెరుగుతుంది. దేశీయ ఉత్పత్తి 3 కోట్ల పదిలక్షల టన్నులకు మించదు. దాని తాత్పర్యమేమిటి? న్యూస్ ప్రింట్, అట్టత తయారీపంటి పరిశ్రమలను మనం ఎత్తివేయనన్నా ఎత్తివేయాలి, లేదా అసలే కొరతగా ఉన్న అమూల్యమైన విదేశీ మారక ద్రవ్యాన్ని వెచ్చించి, లక్షలాది ఘన మీటర్ల 'చెట్టుగుంజను విదేశాలనుండి దిగుమతి అయిదా చేసుకోవాలి.